


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 13 ఏప్రిల్ 2024 8 పేజీలు



## ఆర్టీసీ బస్సులో "మగవాళ్ళ" కష్టాలు

- టికెట్ కొన్న దొరకని సీట్లు
- ప్రయాణం నరకం అంటున్న మగాళ్లు



**సూర్య, హుజురాబాద్**

తెలంగాణలో ఆర్టీసీ బస్సులో ప్రయాణం అంటేనే మగవాళ్లు జడుసుకుంటున్నారు. డబ్బులు పెట్టి టికెట్లు కొన్న దొరకని సీటు. కనీసం నిలుచో డానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. గమ్యస్థానం చేరుకోవాలంటే ఏడు సముద్రాలు దాటిన దానికంటే ఎక్కువ కష్టం అవుతుంది. అమెరికాలో పీజీ చదివే వారికి పార్ట్ టైం జాబ్ దొరుకుతుంది అంటే నమ్మ వచ్చేమో కానీ.. ఆర్టీసీ బస్సులో మగవాళ్లకు సీటు దొరుకుతుందంటే నమ్మడం కష్టం బ్రహ్మంగారికి కూడా మగవాళ్ళకి ఆర్టీసీ బస్సు కష్టాలు వస్తాయి తెలియదు కావచ్చని అందరూ భావిస్తున్నారు. పురుషుల్లో పుణ్య పురుషులు వేరయా అన్నట్టుగా.. దేశంలో తెలంగాణ పురుషుల కష్టాలు వేరాయా.. గత కొంతకాలంగా అనుకోవలసి వస్తుంది. డిసెంబర్ 9 న ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ అని ప్రభుత్వం అన్నప్పుడు ఎవరు ఇన్ని బాధలు పడాల్సి వస్తుందని ఊహించి ఉండరు. మన ఇంట్లో ఉన్న మహిళలు, (మిగతా 2లో)

విభజన హామీలు విస్మరించిన బీజేపీ కి వ్యతిరేకంగా ..

## ఈ నెల 14 న కరీంనగర్ లో దీక్ష

రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విభజన హామీలు విస్మరించిన బీజేపీ కి వ్యతిరేకంగా ఈ నెల 14 న కరీంనగర్ లో దీక్ష చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది..వచ్చే ఎన్నికలు బీజేపీ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు... బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.ఐదు గ్యారెంటీ గురించి విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు పదేళ్లలో మోడీ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలి..? అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలన్ని అమ్ముకున్నారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు.రాముడు ఫోటోలు, అక్షింతలు పంపడం కాదు కాదు ప్రతి ఇంటికి ఏం ఇచ్చారు..?పదేళ్లలో ప్రగతి సాధించా మని చెబుతున్న బీజేపీ చేతనైతే రాముడితో కాకుండా మోడీ బొమ్మతో ఓట్లు అడగాలి...రాముడు అందరివాడు, బీజేపీ నేతలది కాదు... రాముడిని రాజకీయాల కోసం వాడుకోవడం దుర్మార్గం అని అన్నారు. పదేళ్లు రాగద్వేషాలతో విచ్ఛిన్నం చేసే కుట్రలతో మోడీ పాలన కొనసాగింది.కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గెలిచిన పార్లమెంట్ నియోజక వర్గాల్లో చేసిందేంటో చెప్పాలని అన్నారు.ప్రకృతి (మిగతా 2లో)

ధాన్యం కొనుగోలు భాధ్యత

## పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే

- కరీంనగర్ ఎంపి బండి సంజయ్

**సూర్య - కథలాపూర్**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కోనుగోలు చేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బిజెపి అభ్యర్థి,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను గెలిచిన.ఆరు నెలల్లోనే అమలు చేస్తామని చేయక రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు.రైతులకు భరోసా కల్పించడానికి ధాన్యం కోనుగోలు పై స్పష్టత ఇవ్వాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటికీ 12రోజులు అవుతున్న కోనుగోలు చేయడం లేదని, దళారి వ్యవస్థ ను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. వెంటనే కోనుగోలు జరిపి వారికీ న్యాయం చేయాలని అన్నారు. ఆకాల వర్షాల వల్ల రెట్కతుల పంటలు తీవ్రంగా నష్టపోయిన అపుడు బారాస ప్రభుత్వం, ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టం ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మండిపడ్డారు. వరద కాలువలో నీరు అడుగంటుకపోయి పంటలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ని గెలిపించి మూడవసారి మోడీని ప్రధానిని చేయ డానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పోతారం గ్రామ (మిగతా 2లో)




## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కరీంనగర్ అభివృద్ధి చెందింది

- బడెభాయ్..చోటేభాయ్ ఒక్కటయ్యారు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2 లో





టీఎస్ ఆర్టీసీ ద్వారా

## భద్రాద్రి సీతారాముల తలంబ్రాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, లాజిస్టిక్స్ విభాగం ద్వారా ఈ నెల 17న భద్రాచలంలో జరుగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవ తలంబ్రాల పంపిణీకి సంబంధించిన గోడ ప్రతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి (మిగతా 2లో)



# ఆర్టీసీ బస్సుల్లో " మగవాళ్ళ" కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధురాల్లు ఉచితంగా ఊర్లకు, తీర్థయాత్రలకు... వెళ్లి వస్తారులే... అని ప్రజలు అనుకున్నారు. పాపం వారు. ఊహించినది.. ఒకటి.... జరుగుతున్నది. మరొకటి.. తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య 40 శాతం కూడా లేని సగటు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం ప్రకటించిన తర్వాత 60 శాతం కు, 80 శాతంకు, క్రమక్రమంగా పెరుగుతూ 110 శాతానికి పెరిగింది. ఆర్టీసీ లెక్కల ప్రకారం ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళల సంఖ్య కోట్లల్లో ఉందని సంస్థ ప్రకటించింది. రోడ్డుపై నుంచి వెళ్లే ఏ బస్సులో అయినా ప్రయాణికులు నిండుగా ఉంటున్నారు. బస్సులో ప్రయాణించే మహిళల సంఖ్య 80 శాతం పైన ఉంటుంది. హైదరాబాదు భద్రాచలం, యాదగిరిగుట్ట, వేములవాడ, కాలేశ్వరం, ఐలోని, చిలుకూరి బాలాజీ, ధర్మపురి, కొండగట్టు, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ లకు వెళ్లే బస్సు లన్ని ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుండే బస్టాండ్లలో బస్సుల కోసం వేచి ఉండే పరిస్థితి. పాఠశాలల, కార్యాలయాలకు వెళ్లే సమయంలో అయితే ఈ రద్దీ గురించి చెప్పనవసరం లేదు. ఒకే బస్సులో రెండు బస్సుల మంది ఎక్కుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో సీటే దొరకాలంటే ఎంతో అదృష్టం ఉంటేనే దొరికే పరిస్థితి ఉంది. ఉదయం సాయంత్రం వేళల్లో బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటున్నాయి కేవలం మధ్యాహ్నం పూట మాత్రమే కొంత మేరకు రద్దీ తక్కువగా ఉంటుంది. రాత్రి వేళల్లో కూడా ప్రయాణికుల సంఖ్య తేడా ఉండడం లేదు.

**డ్రైవర్ల కండక్టర్ల పరిస్థితి వర్ణనాతీతం**

ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ఎప్పుడైతే ప్రారంభించిందో అప్పటినుండి ఆర్టీసీ డ్రైవర్ల కండక్టర్ల పరిస్థితి వారి బాధలు వర్ణనాతీతం. బస్సు ఆపకుంటే ఒకరు తిడతారు..... బస్సు ఆపితే మరొకరు తిడతారు.... ఒక ఆర్టీసీ బస్సులో సీటింగ్ కెపాసిటీ కన్నా రెట్టింపు సంఖ్యలో ఉన్న ప్రయాణికులకు టిక్కెట్లు ఇవ్వడం వారి ఆధార్ కార్డులు పరిశీలించడం కండక్టర్లకు తలకు మించిన భారం అవుతుంది. కొందరు ఆధార్ కార్డు మర్చిపోయాం మాకు టికెట్ ఎందుకు అని ప్రభుత్వమే ఫ్రీ అన్నది కథ నువ్వెందుకు టికెట్ కొడతావని కండక్టర్లతో గొడవకు దిగుతున్నారు. ఫోటో క్లారిటీ లేకపోవడం వల్ల ఇబ్బంది ఉంటుందని నా నౌకరి పోతుందని కండక్టర్లు చెప్పిన వినని పరిస్థితి నెలకొంది. రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులను బస్సులో తీసుకెళ్తున్న సమయంలో డ్రైవర్ల పై అధిక భారం పడుతుంది. ఎక్కడపడితే అక్కడ ఆపాలని డిమాండ్ చేస్తుండడంతో వారు డ్రైవింగ్ చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు.

### ఒక్క రోజు కూడా సీటు దొరకలేదు



ప్రతిరోజు ప్రైవేటు ఉద్యోగ నిమిత్తం వరంగల్ కరీంనగర్ సిద్దిపేటకు వెళ్తానని ఒక్కరోజు కూడా బస్సులో సీటు దొరకలేదని వరంగల్ కు చెందిన సేల్స్ మేనేజర్ పి రాము ఆవేదన వ్యక్తం చేశారు.

### సీట్లు దొరకడం లేదు



వివిధ పనులకై ఎక్కడికైనా వెళ్లాలంటే సీట్లు దొరకడం లేదని, ఎక్కువ దూరం నిలుచుని ప్రయాణం చేసే పరిస్థితి లేదని , ఎక్కిన బస్సులో నిల్చడానికి కూడా స్థలం లేక ఇబ్బందిగా ఉందని వెంకటేశ్వర స్వామి అన్నారు.

### డబ్బులు పెట్టిన సీట్లు లేవు

అవసరం నిమిత్తం వరంగల్ కరీంనగర్ కు వెళ్లాల్సి ఉన్నప్పుడు డబ్బులు పెట్టి టికెట్ కొన్న సీట్లు మాత్రం ఉండడం లేదని ఐ వి రమేష్ అన్నారు.

# ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లిలో నీటి కష్టాలు...

**- నాలుగేళ్లుగా సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్న కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్**

**- సమస్యను పట్టించుకోని అధికారులు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నగరపాలక ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కి నీటి కష్టాలు మొదలయ్యాయి. ఇక్కడి ప్రాంతంలో నీళ్ల కోసం జనం అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లో నీటి కష్టాలు అన్ని ఇన్ని కావు. ఐదేళ్లుగా ఇక్కడి ప్రాంత ప్రజలు నీటి అవసరాల కోసం అష్ట కష్టాలు పడుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడి ప్రాంతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాల పై కాలం కావస్తున్న మున్సిపల్ నీళ్లు అందించిన దాఖలాలు ఇక్కడ లేవు. ప్రధానంగా తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాలైనా నేటికీ డివిజన్ ప్రజలకు తాగు నీరు అందలేని దయనీయ పరిస్థితి ఉంది. ప్రధానంగా డివిజన్లోని సరస్వతి నగర్ త్రాగు నీటి సమస్య ఇబ్బందికరంగా మారడంతో కార్పొరేటర్



కొలగని శ్రీనివాస్ గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా ప్రతి వేసవికాలంలో ప్రజలకు మంచినీటిని అందిస్తున్నారు. తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో ఉన్న పైపులైన ద్వారా, పలు బావిల ద్వారా నేటికీ ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో విలీనమైన తీగల గుట్టపల్లిలో 30% ఉన్న సరస్వతి నగర్ ప్రాంతంలో మున్సిపల్ పైప్ లైన్ పనులను పూర్తి చేయలేని పరిస్థితి ఉంది. ఇక్కడి ప్రాంతంలో తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉంది. నగరవ్యాప్తంగాగతంలో 24 గంటలు మంచినీటిని ఇస్తామని, నేడు ఒక గంట కూడా తాగునీటిని సక్రమంగా ఇవ్వలేని పరిస్థితికి నగరపాలక సంస్థ వచ్చింది. కరీంనగర్ పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీరును అందించడానికి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ ఈ విషయంలో ఫెయిల్యూర్ అయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. తీగల గుట్టపల్లి కాకుండా కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలన్నింటిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతాలు కార్పొరేషన్ లో విలీనమై ఐదు సంవత్సరాలు గడిచిన నేటికీ మున్సిపల్ తాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు, కార్పొరేటర్లు మొత్తుకున్న పెడచెవిన పెడుతున్నారు. నగరంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలంతా కోరుకుంటున్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో కరీంనగర్ అభివృద్ధి చెందింది

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో కరీంనగర్ అభివృద్ధి చెందినది అని మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ ప్రచారంలో భాగంగా కరీంనగర్ పట్టణానికి విచ్చేసిన హరీష్ రావు మాట్లాడుతూ బీఎఆర్ఎస్ కు కరీంనగర్ పుట్టినిల్లు..రెండు సార్లు కేసీఆర్ రాజీనామా చేసిన కూడా కరీంనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు.కరీంనగర్–మనోహరబాద్ రైల్వేలైన్ వినోద్ కుమార్ తెచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 32 రాజకీయ పార్టీలను ఒప్పించడంలో వినోద్ కుమార్ కీలకపాత్ర పోషించారు.అర్హత లేకున్నా కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తెచ్చిన ఘనత వినోద్ కుమార్‌దే అని అన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఏం చేశాడు.పదేళ్ళలో బీజేపీ ఏం చేసింది..ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ ఏమైంది...పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో నిరుద్యోగం పెరిగింది..బండి సంజయ్ కనీసం మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల తేలేదు.పదేళ్ళలో బీజేపీ ఒక్క మంచి పతకం తేలేదు..పేదల కోసం చేసింది చెప్పమంటే క్యాలెండర్ లు, చిత్రపటాలు పంచుతున్నారు అని అన్నారు. క్యాలెండర్ కడుపునింపుతున్నదా... చిత్ర ౼పటం ఆకలి తీరుస్తోంద...కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే కరీంనగర్ లో త్రాగునీళ్లు దొరకడం లేదని అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి...మహిళలకు ఇస్తామన్న 2500లు ఎప్పుడిస్తారు.. సీఎం రేవంత్ రెడ్డి ఇస్తా మన్న 4000ల పెన్షన్ ఏమైంది...వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. .ఇప్పుడు ఏమైంది....కాంగ్రెస్ వాళ్లు బాండు పేపర్లు రాసిస్థితిరి ఏమైంది అని ప్రశ్నించారు.. కరీంనగర్ ఎంపీగా ప్రశ్నించే గొంతుకగా అయ్యే వినోద్ కుమార్ ను గెలిపించాలని అన్నారు. బడెభాయ్..చోటేబాయ్ ఒక్కటయ్యారు.. కరీంనగర్ లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కయి ఒది...రెండు పార్టీలు చీకటి ఒప్పందం చేసుకు న్నాయి. పార్లమెంట్ లో కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు ఎప్పుడు జై తెలంగాణ అనలేదని అన్నారు.

విభజన హామీలు విస్మరించిన బీజేపీ కి వ్యతిరేకంగా ..

## ఈ నెల 14 న కరీంనగర్ లో దీక్ష

(మొదటి పేజీ తరువాయి)

వైపరీత్యం జరిగింది రైతులు నష్టపోయారు...కెసిఆర్ పదేళ్లలో ఎప్పుడైనా రైతులకు 25 వేల నష్టపరిహారం ఇచ్చారా..? కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎంతమంది రైతులు చనిపోయారో లెక్కలు తీయండి..రైతుల కళ్ళల్లో నెత్తురు చూసి, రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కెసిఆర్ ది అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తతంగం అంతా ప్రజలు గమనిస్తు న్నారు.ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం... ఓర్వలేని కొందరు కాంగ్రెస్ పార్టీపై కుట్ర చేస్తున్నారని అన్నారు.

## టీఎస్ ఆర్టీసీ ద్వారా భద్రాద్రి సీతారాముల తలంబ్రాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ క్యాంపు ఆఫీసులో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ లాజిస్టిక్స్ మేనేజర్ ఎన్. సదాశివ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ల అవినాశ్, జగన్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కళ్యాణ తలంబ్రాలు బుక్ చేసుకోగా వారికి దానికి పంబంధించిన రశీదును కరీంనగర్ లాజిస్టిక్స్ మేనేజర్ ఎన్. సదాశివ్ అందజేయడం జరిగింది.కళ్యాణ తలంబ్రాలు బుక్ చేసుకున్నందుకు గాను కలెక్టర్ కి లాజిస్టిక్స్ మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణ తలంబ్రాలు కావలసిన భక్తులు రూ.లు 151/- తేది 18.04.2024 లోగా కరీంనగర్ లాజిస్టిక్స్, బస్ స్టేషన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ల ద్వారా, www.tsrtclogistics.in వెబ్సైట్ ద్వారా కూడా అడ్వాన్స్ బుక్ చేసుకోచ్చని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు భాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

తాజా మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంబారీ పేట మాజీ సర్పంచ్ గొపు శ్రీనివాస్, సిరికొండలో బద్రి సత్యం, తక్కళ్ళ పల్లి లో మిట్టపల్లి లింగారెడ్డి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.ఈ సంధర్భంగా వేముల వాడ నియోజక వర్గం ఇంఛార్జి చెన్నమనేని వికాస్ రావు,జగిత్యాల, సిరిసిల్ల భాజపా జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావ్, ప్రతాప రామ కృష్ణ, మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, క్యాతం దశరథ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, మల్యాల మారుతి, ఎద్మల వినోద్ రెడ్డీ, కొన్ రెడ్డి జలంధర్ రెడ్డి, పిడుగు ఆనందరెడ్డి, సాయి, రాచమడుగు శ్రీనివాస రావు,ఇప్పపల్లి రాజు, కథలాపురం మహేష్,తెడ్డు మహేశ్ తదితరులు ఉన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**- తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురి చేయకండి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

సూర్య-గోదావరిఖని:

యువత మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు కోరారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం సీపీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్ తోపాటు అనర్థాలను పోస్టర్లలో పొందుపరచడం జరిగిందని చెప్పారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవడం ద్వారా తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సీపీ విజ్ఞప్తి చేశారు. గంజాయి, ఇతరాత్ర మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. గంజాయి రహిత కమిషనరేట్ కోసం రెండు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాంటిది

**- కాంగ్రెస్ నాయకులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాంటిదని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి శుక్రవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. 48000 కోట్లు పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లించిన నియోజకవర్గ ప్రజలకు కేంద్ర నిధులతో యంపి గా బండి సంజయ్ చేసింది ఏమిటి అని ప్రశ్నించారు.టివి యాంకర్ గా సమాజానికి పరిచయమైన రాణీ రుద్రమ కు రాజకీయాలపై అవగాహన లేదని అన్నారు.యంపి గా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిపై నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెబుతారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై ఆయన పోరాటం గురించి నాటి ప్రతిపక్ష నేతలు సైతం కొనియాడిన సందర్భాలు ఉన్నాయి.మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అని అన్నారు.పార్లమెంటు నియోజకవర్గంలోని హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలుపొందడం పొన్నం పనితనానికి నిదర్శనం అని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన వారు యంపి నిధులతో చేసిన అభివృద్ధిని బండి సంజయ్ చేశారు తప్ప, గతంలో బిజెపి స్టేట్ చీఫ్ గా, కరీంనగర్ యంపిగా కేంద్ర నిధులతో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపించండని అన్నారు.యంపి గా వేములవాడ రాజన్న దేవాలయానికి, కొండగట్టు అంజన్న ఆలయాల అభివృద్ధి కోసం బండి ఎన్ని నిధులు తెచ్చారో రాణీ రుద్రమ తెలుసుకోవాలి.మా పార్టీ అభ్యర్థి ఎంపిక అధిష్టానం చూసుకుంటుంది, అభ్యర్థి ఎవరైనా కరీంనగర్ లో ఎగుర వేసేది కాంగ్రెస్ జెండానే.. మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవాకులు చెవాకులు పేలితే ఈ గడ్డపై అడుగు పెట్టలేరని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 14న కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడతాం. ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొననున్నారని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి రాజిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సిరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు సిరికొండ శివప్రసాద్, కనక రెడ్డి, హైమద్ అలి, చింతల ఎల్లా రెడ్డి, జూపాక సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి గోటితో వొలిచే కోటి అక్షింతలు తయారు

**సూర్య, చొప్పదండి**



కోటి తలంబ్రాల అక్షింతలు మహాయజ్ఞం లో బాగంగా ఈ నెల17వ తేది శ్రీ రామ నవమి రోజున, భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణం కొరకు ఉపయోస్తారు.సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యురాలు దండె లావణ్య అద్వర్యంలో జరిగిన వడ్లను గోటితో వొలిచి తలంబ్రాల అక్షింతలు తయారు చేసారు.ఈ తలంబ్రాల అక్షింతలు పూర్తి చేసి శుక్రవారం అంతర్జాతీయ శ్రీక్రిష్ణ సమితి ఉపాధ్యాక్షులు నలుమాచు చంద్రశేఖర్,రాణి నియోజకవర్గ ఇంచార్జ్ దూస రాము లకు సాయి మహిళా సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య వారికి అందజేశారు. సేవా సమితి బృందాన్ని ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో దూస లావణ్య, కటుకం రమాదేవి, దండె జమున తదితరులు పాల్గొన్నారు.

# తరుగు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తరుగు పేరుతో పాక్స్ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించిన రైతుల నుండి బస్తాకు రెండు నుండి ఐదు కిలోలు తరుగు తీస్తున్నారని, గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ రైతులను నష్టం చేకూర్చుతుందని, ఇప్పటికైనా రైతుల నుండి ఎలాంటి తరుగు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ గారు అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలీన్స్ అందుబాటులో ఉంచాలని, తరుగు పేరుతో రైతులకు నష్టం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, జంగా జైపాల్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్, నాయకులు రాస మల్ల శ్రీనివాస్, బొజ్జ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మడ్డి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్, కాసనగొట్టు కర్ణాకర్, కుమార్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాజు

**సూర్య, హుజురాబాద్**



బిజెపి హుజురాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా గాంధీనగర్ కు చెందిన తూర్పాటి రాజు ను నియమించినట్లు అధ్యక్షులు గంగిశెట్టి రాజు తెలిపారు. ఈ నియామక కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, పట్టణ ప్రధాన కార్యదర్శి వొడ్నాల విజయ్, ఉపాధ్యక్షులు పోతుల సంజీవ్, యాల్ల సంజీవరెడ్డి, తిప్పబత్తిని రాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బొరగాల సారయ్య, ఓబిసి మోర్చా అధ్యక్షులు గంట సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక, కార్యదర్శి భాస్కర్ యాదవ్, రాజేష్ ఖన్నా, చత్రర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ టిఆర్ఎస్ కు రాజీనామా చేసి శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు టిఆర్ఎస్ నాయకులు పంజాల సతీష్ సైతం చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, తౌటం రవీందర్, ఎండి. అఫ్సర్, కౌరు సుగుణాకర్ రెడ్డి, నేరెల్ల మహేందర్, దేశిని కోఠి, దేశిని ఐలయ్య, సందమల్ల బాబు, సొల్లు దశరథం, బిఆర్ గౌడ్, సందమల్ల నరేష్, మేకల తిరుపతి, మిడిదొడ్డి రాజు, వల్గు తిరుపతి, గంట కిరణ్ రెడ్డి, ఉప్పరి చందు, టేకుల శ్రావణ్, బండ నవీన్, ముక్క రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అసత్యాలు మాట్లాడినందుకేనా బండి సంజయ్ బిజెపి స్టేట్ చీఫ్ పదవి పోయింది

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి స్టేట్ చీఫ్‌గా బండి సంజయ్ అవస్తవాలు మాట్లాడినందుకే ఆయన పదవిపోయింది, రాష్ట్రంలో బిజెపి డిపాజిట్ కోల్పోయిందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి అన్నారు.పదవి కన్నా పార్టీ ముఖ్యమనే సిద్ధాంతాన్ని నమ్మి ఓడినా గెలిచినా ప్రజాక్షేత్రంలో ఉన్నందునే భగవంతుని ఆశీర్వాదంతో పొన్నం ప్రభాకర్ కి మంత్రి పదవి లభించింది తప్ప బండి సంజయ్ లాగా చెప్పులు మోస్తే కాదని అన్నారు.అభ్యర్థి ఎంపిక ఆలస్యమైనా కరీంనగర్ పార్లమెంటులో ఎగర వేయబోయేది కాంగ్రెస్ పార్టీ జెండానేనని నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన టిఆర్ఎస్ నేతలు



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నేతలు కొయ్యడ కమలాకర్ గౌడ్, కొయ్యడ శ్రీదేవిలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, సొల్లు దశరథం, తిప్పారపు సంపత్, సందమల్ల నరేష్, బాబు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామం లో పురాతన శివాలయం శిథిలా వస్థకు చేరుకున్నందున మహా కళ వంశస్థులతో పునరుద్ధరణ చేసు కొని నేడు,14,15 తేదీలలో స్థానిక పురోహి తులు శ్రీ గౌడ జగదీశ్వర శర్మ ఆధ్వ ర్యంలో ధ్వజ ప్రతిష్టాపన, శివ కళ్యా ణం చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అలాగే మల్లన్న గుడి ధ్వజస్తంభ ప్రతిష్టాపన మార్పిడి, శ్రీ రామాలయంలో ఉత్సవ విగ్రహాలు, కలశం ఏర్పాటు చేస్తున్నందున భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా 15వ తేదీన జరిగే మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి



**సూర్య జిగిత్యాల**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా, డివిజన్, మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వృద్ధుల కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లోవృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాయాల ని,టాస్కా కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని ,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని, తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019ని పార్లమెంట్ లో పెట్టి ఆమోదింపజేయాలని కోరారు .పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేసేందుకు వీలుగా వృద్ధులకు ప్రత్యేక క్యూ సదుపాయం కల్పించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి వికాస్ రాజ్ కు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్య నారాయణ, సంయుక్త కార్యదర్శులు బొబ్బాటి కరుణ, విట్టల్, రాజ్ గోపాల్ చారి, కోరుట్ల అధ్యక్షత పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు ఓజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్, కోశాధికారి సింగం గంగాధర్, జిల్లా, డివిజన్, మండల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బిజెపి జెండా గద్దె ధ్వంసం

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన నాయకులు**

**సూర్య జిగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని 24 వ వార్డు, నటరాజ్ చౌరస్తా వద్ద గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి భారతీయ జనతా పార్టీ జండా గద్దె వద్ద పైపులు విరగకొట్టారు. బిజేపి నాయకులు శుక్రవారం ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగు గోపాల్, నాయకులు గాదాసు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల సందర్శన



**సూర్య జిగిత్యాల**

జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అంతర్గం లో రెండు, తాటిపల్లి,అంబారిపేట కేంద్రాలను మండల సివిల్ సప్లయ్ అధికారి వరప్రసాద్,ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉమ మహేశ్వర్ రావు శుక్రవారం సందర్శించారు. కేంద్రాల్లో మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించి, తేమ శాతాన్ని పరిశీలించారు. అన్ని సెంటర్స్ కి గన్ని సంచులు రావడం జరిగిందని,కేంద్రానికి కేటాయించిన వ్యవసాయ శాఖ అధికారి ధ్రువీకరించిన తేమ, నాణ్యత ప్రమాణాల ప్రకారం తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే రైతులు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలు కేంద్రం వారికి ఇచ్చి తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని,ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలని అన్నారు.ఎపియం వి.గంగాధర్, సి సి.లు పి.గంగారాం, పి.విద్యాసాగర్, వి.ఓ.ఏ.లు విజయ, పావని,శేఖర్, హారిక కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



**కోరుట్ల టౌన్**

కోరుట్ల మున్సిపాలిటీ లోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఆమె నివాసంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో కౌన్సిలర్ బలిజ పద్మ రాజా రెడ్డిలతోపాటు బిఆర్ఎస్ యూత్ పట్టణ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్ ,ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ చిట్యాల భూమయ్య, బిఆర్ఎస్ నాయకులు గోరుమంతుల సత్తయ్య, ఉయ్యాల శోభన్ , కంబ ఆనంద్, బుల్లె పురుషోత్తం ,మైస రాజేష్ లు పార్టీలో చేరగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పొందారని అన్నారు. రాబోయే కాలంలో వార్డులో అభివృద్ధి ,సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. జువ్వాడి నర్సింగారావు సూచనల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం తాను కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో పార్టీలో చేర్చుకున్న నర్సింగారావు, కృష్ణారావులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, కౌన్సిలర్లు లు మోర్తాడు లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎలిశెట్టి భూమిరెడ్డి,నాయకులు పుప్పాల ప్రభాకర్, టీవీ శేఖర్, పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, కొంతం నవీన్, లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ ప్రోగ్రాబి, దామ కొండయ్య, చిట్యాల సందీప్, వార్డులోని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో శక్తి వందన్ అభియాన్

**సూర్య జిగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండల్ ధర్మారం గ్రామంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో శక్తి వందన్ అభియాన్ కార్యక్ర మం నిర్వహిం చా రు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, రూరల్ ప్రధాన కార్యదర్శి గోస్కుల గంగాధర్,బూత్ అధ్యక్షులు మహేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కో- ఆప్షన్ సభ్యునికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ చైర్మన్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దుంపెట గ్రామానికి చెందిన మండల కో - అప్షన్ సభ్యుడు ఎం డి రఫీ కి జిల్లా పరిషత్ ఛైర్మన్ దావ వసంత శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పుష్ప గుచ్ఛ0 అందించారు.ఈ సందర్బంగా ఆమె వెంట మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు బొడ్డు బాలు,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షురాలు గుండారపు సౌజన్య - గంగాధర్, మాజీ ఎంపిపి నాంపెల్లి లి0బాద్రి, ఫాక్స్ మాజీ అద్యక్షుడు చుక్క దేవరాజం, బి ఆర్ ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, రాయికంటి శేఖర్, వంగరి రాజు, సూరవేని వినోద్ రావు, పురుకుటపు గంగారెడ్డి ఉన్నారు.

## మద్యం వద్దన్నందుకు వృద్ధుడి ఆత్మహత్య

**సూర్య కోరుట్ల**



మద్యం తాగవద్దని కుటుంబ సభ్యులు అన్నందుకు వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కోరుట్లలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన మోటం సాయిలు (58) అనే వృద్ధుడు నిత్యం అతిగా మద్యం సేవించి ఇంటికి వస్తుండడంతో కుటుంబ సభ్యులు మద్యం తాగి అనారోగ్యానికి గురికా వద్దని అన్నందుకు మనస్థాపం చెందిన మృతుడు సాయిలు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి కుమారుడు మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా టేల భూమయ్య నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ టేల భూమయ్యను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు, డీసీసీ అధ్యక్షులు, మనకొండుర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ లకు టేల భూమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత నేత్రవైద్య శిబిరం



**సూర్య, కోరుట్ల టౌన్**

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల,లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదురల సురేష్ గార్ల సహాకారంతో అక్కడి వైద్యులచే ఉచిత నేత్రవైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు.సుమారు 120 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 80 మందికి కంటి ఆపరేషన్ అవసరం కాగా వారిని గుర్తించి రేకూర్తి కంటి ఆసుపత్రి కి తరలించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ - రమ్య,లయన్ కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ - రాధిక, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ గంద్ర దిలీప్ రావ్ గారు, క్లబ్ నాయకులు ఎలిమిల్ల ఉషా కిరణ్,గుంటుక సురేష్ బాబు, ఎలిశెట్టి భూమా ె ండ్డి, పడాల నా రాయ ణ గౌడ్, గుంటుక మహేష్, ఎలిమిల్ల రామ్ నారాయణ, కొత్త విద్యాసాగర్ కంటి వైద్యులు Dr. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# డీజే ఆపరేటర్లకు, ఓనర్లకు కౌన్సిలింగ్

**-నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరిథిలో చర్యలు తప్పవు -'ఖని' ఏసీపీ మడత రమేష్**

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో ఉన్న డీజే సౌండ్స్ ఏర్పాటు చేసే ఓనర్లకు, ఆపరేటర్లకు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డీజే ఆపరేటర్లు, ఓనర్లతో ఏర్పాటు చేసిన సమావే శంలో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. డీజే ఓనర్లు ఏదైనా కార్యక్రమం నిర్వహించే సమయంలో ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకో వాలని, అనుమతి తీసుకున్నవారు రాత్రి 10 గంటల లోపే అట్టి కార్యక్రమం ముగించుకో వాలని సూచించారు. డీజే ఆపరేటర్లు శబ్దాన్ని 60 నుండి 80 డిసిబుల్స్ మధ్యలో పెట్టాలని, కానీ 130 నుండి 150 డిసిబుల్స్ మధ్యలో శబ్దాన్ని పెట్టడం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బంది లు గురికావాల్సి వస్తుందని చెప్పారు. ఎక్కువ శబ్దాన్ని పెట్టడం ద్వారా వృద్ధులకు, చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరిం చారు. అంతేకాకుండా ఆ సౌండ్స్ కు దగ్గరగా ఉన్న వారికి చెవుడు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందనే వాస్తవ విషయాలను గమనించాలని సూ చించారు.



గోదావరిఖని పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా డీజే అనుమతి తీసుకొని నడుపుతున్న వారు శబ్దం విపరీతంగా పెట్టకుండా తగిన మోతాదులో శబ్దంలోనే కార్యక్రమాన్ని నిర్వహించుకొని ప్రశాం తంగా ముగించుకో వాలని చెప్పుకొచ్చారు. డీజే సౌండ్స్ నిర్వహించను ఓనర్లు, ఆపరేటర్లు ఇష్టాను సారంగా వ్యవహరిస్తే చట్టపరిధిలో శిక్ష తప్పదని ఏసిపి హెచ్చరించారు. అంతేకాకుండా వారికి సంబంధించిన డీజేలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని, అందరూ ఒకే సమయపాలన పాటిస్తూ ఫంక్షన్ లు, కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఒకే విధమైన సమయపాలన, శబ్ద పరిధిని అనుసరించాలని సూచించారు. ఇట్టి సూచనలు అందరూ పాటించాలని, ఎవరైనా అధిక్రమిస్తే వారు ఎంతటి వారైనా శిక్షారుల వుతారని మరో మారు ఏసిపి రమేష్ హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ సీఐ బి.రవీం దర్, రామగుండం, మంథని సీఐలు అజయ్, వెంకట్, సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ లకు చెందిన ఎస్సైలు పాల్గొన్నారు.

## బండి సంజయ్, వినోద్ రావులను ఓడిస్తాం మల్యాల సుజిత్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బండి సంజయ్, వినోద్ రావులను కాంగ్రెస్ శ్రేణులు ఓడించి తీరుతారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా పార్లమెంట్ ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు ఓటర్ల వద్దకు వెళ్లి అభ్యర్థించాల్సిందిగా కోరారు. పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించిన వెంటనే ప్రజలంతా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతారని తెలిపారు. ప్రజల్లో బండి సంజయ్, వినోద్ రావు ల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నదని ఖచ్చింతంగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు.

## గుండ్ల చెరువులో తగ్గిన నీటిమట్టం

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ పట్టణ శివారులో రంగనాయకుల గుట్ట సమీపంలో ఉండే గుండ్ల చెరువు ఏప్రిల్ మొదటి వారంలోనే నీటిమట్టం తగ్గింది. మార్చి నెలాఖరు నుండే ఎండలు బాగా కొడుతుండడం, ఏప్రిల్ మొదటి వారంలోనే గుండ్ల చెరువులో నీరు తక్కువగా ఉండడం అసలు ఈ నెలాఖరు వరకు గుండ్ల చెరువు ఆయకట్టు భూములకు నీరు సరిపోతుందా లేదా అని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది వేసవిలో ఈ చెరువులో నీరు నిండుగా ఉండేది. ఈసారి మాత్రం గుండ్ల చెరువులో చాలా మట్టుకు నీరు లేక ఖాళీగా ఉంది. ఆయకట్టు భూముల నీటి అవసరాల కోసం సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు కోరుతున్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**సూర్య మెట్‌పల్లి**

పేకాట స్థావరం పై దాడి నిర్వహించి. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని. ఎనిమిది వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో పేకాట ఆడుతున్నారనే పక్క సమచారం తో దాడి చేసినట్లు తెలిపారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## నేటి బూత్ విజయ సంకల్ప అభియాన్ విజయవంతం చేయండి

**- బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు..**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో 400 స్థానాలు గెలుపే లక్ష్యంగా బిజెపి జాతీయ నాయకత్వం పనిచేస్తుందని, అందులో భాగంగా ప్రతి పార్లమెంటు పరిధిలో బూత్ విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమం చేపడుతున్నందున శనివారం రోజున కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్లో ఉదయం 9:30 ని గంటలకు జరిగే ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బూత్ విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమానికి సంబంధించి పోలింగ్ బూత్ బాధ్యులందరూ ఇట్టి కచ్చితంగా పాల్గొనాలన్నారు. జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి నేషనల్ (ఆర్గనైజింగ్ )జనరల్ సెక్రెటరీ శివ ప్రకాష్ జి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు.

## ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయుని సంతకం ఫోర్జరీ

**- చేసిన వారిపై కేసు నమోదు**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధాన ఉపాధ్యాయుడు రాజబాను చంద్ర ప్రకాష్ సంతకమును అదే పాఠశాల పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ తిరుమల ,ఆమె భర్త అయిన రాజ్ కుమార్ ఇరువురు కలసి సంతకాలు ఫోర్జరీ చేసినందుకు వారిపై కేసు నమోదు చేశారు. వారు ఇరువురు తప్పుడు బిల్లులను సృష్టించి ట్రెజరిలో సమర్పించడం, అకౌంటు నెంబర్లు మార్చడం, ఉపాధ్యాయుల వేతనాల నుండి అధిక చెల్లింపుల రికవరీ పేరిట ప్రదోపాధ్యానికి తెలపకుండ అనుమతి లేకుండా డబ్బులు వసూలు చేయడం వంటి అభియోగాలతో ఫిర్యాదు చేయగా వారి ఇరువురిపై ఎల్ఎండి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మన్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన బత్తిని లక్ష్మన్ ను నియమించినట్లు జిల్లా అద్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నియామకపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ యాదవుల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. యాదవ హక్కుల పరిరక్షణలో ముందుంటానని లక్ష్మన్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

**- ట్రాఫిక్ సిఐ పి.రాజేంద్రప్రసాద్**

**సూర్య-గోదావరిఖని**



మద్యం సేవించి వాహనాలు నడపడం చట్ట విరుద్ధ మని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు ఆల్కహాల్ పర్సెంటేజ్ ఎక్కువ వచ్చినా, రెండవ సారి పట్టుబడినా జైలు శిక్ష తప్పదని రామగుండం ట్రాఫిక్ సీఐ పి.రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు శు క్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనదారులకు స్థానిక ట్రాఫిక్ పోలిస్ స్టేషన్లో సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే ప్రమాదాలు, ప్రమాదాలకు గురైన కుటుంబాలు పడుతున్న అవస్థలను సీఐ వివరించారు. మద్యం సేవించి వాహనం నడపు వారు మానవబాంబు తో సమానమని సరియైన స్పృహలో ఉండకపోవడం వలన వారికి వాహనము పై అదుపు తప్పి ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. మద్యం మత్తులో వాహనాలను నడపడం ద్వారా ఎటువంటి తప్పు చేయని మిగితా అమాయక ప్రజలు, పాదచారులు వికలాంగులుగా మారడం కొన్ని సందర్భాల్లో ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం నడిపే వారు చాలా బాధ్యతగా తమ వాహనాన్ని నడపాలని, ఇంటి దగ్గర మన కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచుస్తూన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే అట్టి వాహనాన్ని సీజ్ చేయడం తో పాటు లైసెన్సు రద్దుకు సిఫారసు చేస్తాన్నామని, న్యాయస్థానం జరిమానాలతో పాటుగా జైలు శిక్ష కూడా విధిస్తుందని సిఐ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం గోదావరిఖని రెండవ అదనపు న్యాయమూర్తి ఎదుట డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 24 మందిని హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.2 వేలు జరిమానా విధించారు.

## బి ఆర్ ఎస్ ఎన్నికల ప్రచారం

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణంలో ఎంపీ ఎన్నికల సందర్భంగా ప్రచారం లో భాగంగా జెండ్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు,మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి,మహిళా నాయకురాలు దాసరి ఉష,పెద్దపల్లి పట్టణాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్ లు,యువకులు, కో ఆప్షన్ సభ్యులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యం, ప్రణాళిక లోపంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

**- వినియోగంలోకి తీసుకవచ్చేందుకు పలుమార్పులు**

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గత పాలకుల ప్రణాళిక లోపం, నిర్లక్ష్యం, కమీషన్లకు కక్కుర్తి పడి అస్తవ్యస్తంగా నిర్మించడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం షాపింగ్ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలను నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులకు, ఇతరులకు ఎవరికి కూడా ఉపయోగకరంగా లేదని, ఎన్నో ఏళ్లుగా ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డంగా మారిందని అన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులకు ఉపయోగపడే రీతిలో కొన్ని మార్పులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ఇందుకు ప్రభుత్వం నుండి అవసరమయ్యే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందించేందుకు తాను సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో మాట్లాడుతానని చెప్పారు. రామగుండం నగరాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు పూర్తిస్థాయిలో తాను కృషి చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని రాజ్ ఠాగూర్ విజ్ఞప్తి చేశారు.

## కేసు నమోదు

**సూర్య వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామ శివారులో గల మేకల నారాయణ రెడ్డి వ్యవసాయ భూమిలో పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా వీణవంక ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పేకాట ఆడుతున్న స్థలంలోకి వెళ్లి అక్కడ పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 49,760 రూపాయలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అన్యాయం చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పూర్తిస్థాయిలో అన్యాయం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి చెందిందని,వారు ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, చొప్పదండి ప్రకాష్ లు అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్నటి రోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోట ఆగయ్య రాజకీయ పరిణతి చెందలేదని అర్థమవుతుందన్నారు.తన స్థాయిని మరిచి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శిస్తున్నాడని అన్నారు.ఇక్కడ నేత కార్మికులను గత ప్రభుత్వం నట్టేట ముంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన ఉండి పోరాడు తూనే ఉందన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే దీనిని జీర్ణించుకోలేక కార్మికుల పొట్టలు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కార్మికులకు రావాల్సిన పాత బకాయిలు బీసీ సంక్షేమ శాఖ ద్వారానే వస్తాయాన్న విషయం తెలియని తోట ఆగయ్య సీఎం రేవంత్ రెడ్డి తో ప్రకటన చేయించాలని మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,చేనేత సెల్ అధ్యక్షులు గోనె ఎల్లప్ప, తాటిపాముల దామోదర్, పిస్కా మధు,నక్క నరసయ్య,గొల్లపల్లి పరశురాములు,ఎల్లె లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై బండి సంజయ్ చర్చకు రావాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలో నేత కార్మికులతో పాటు కరీంనగర్ పార్లమెంటు లో ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం అభివృద్ధి చేశాడో చర్చకు రావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాముని వనిత మాట్లాడుతూ నిన్నటి రోజు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యల్ని ఖండించారు.కరీంనగర్ పార్లమెంటులో ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఏం అభివృద్ధి చేశాడో చర్చకు రావాలని పిలుపునిచ్చారు.గతంలో ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ గౌడ్ చేసిన అభివృద్ధిని వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చర్చకు రావాలన్నారు. సిరిసిల్లకు ఎంపీగా గెలిచిన తర్వాత ఎన్నిసార్లు పర్యటించాడొ తెలుసుకోవాలన్నారు.ఎలాంటి అవగాహన లేని రాణి రుద్రమ రెడ్డి మంత్రి పొన్న ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వెలుముల స్వరూప,మడుపు శ్రీదేవి పాల్గొన్నారు.

# ఉపాధామి పనిపై కూలీల నిరసన

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అడవి ప్రాంతంలో కొనసాగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులపై శుక్రవారం రోజున కూలి డబ్బులు తక్కువ పడుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్లతో వాగ్వివాదంతో నిరసన కార్యక్రమం తెలిపారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు జోసఫ్ ఉపాధి హామీ కూలీలు తీసిన గుంతలను పరిశీలించి కూలీలు తీసిన గుంతలకు ప్రతికూలికి 150 నుండి 180 రూపాయల కూలి వస్తుందని ఆగ్రహించిన కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ తో వాగ్వి వాదనికి దిగారు ఏప్రిల్ మాస్ ఆరంభం నుండి 300 రూపాయల కూలి ఉండగా సగం కూలి ఇవ్వడం ఏంటి అని గతంలో గుణపాల పదును పెట్టుటకు తట్టాపారులకు డబ్బులు లెక్క కట్టేవారని తాగునీటికి సైతం డబ్బులు లెక్క కట్టేవారని ప్రస్తుతం పెంచిన కూలీ డబ్బులను కట్ చేయడం ఏంటని నిరసన తెలుపుతూ ఇట్టి పనిని మేము చేయలేమని మా సమస్యలు పరిష్కరించే వరకు పనులకు రాబోమని కూలీలు పని నుండి ఇళ్లకు వెళ్లిపోయారు దీనిపై ఏపీవో రాజయ్యను వివరణ కోరగా ఇట్టి విషయంపై పరిశీలన చేసి కూలీల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని కూలీలకు సరైన మెజర్మెంట్ ఇచ్చి మెజర్మెంట్ ప్రకారం పని చేయించి కూలీల డబ్బులు తగ్గకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు

# రాష్ట్ర వక్ఫ్ బోర్డు బోర్డు చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

**సూర్య కోనరావుపేట**



తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మ తుల్లా హుస్సేన్ ను కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మర్యాద పూర్వ కంగా కలిశారు. శుక్రవారం రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరా వుపేట మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయనను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముస్లిం సోదరులు ఆర్థికంగా ఎదగడానికి అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రషీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రియాజ్ మహమ్మద్ అలీమ్ పాల్గొన్నారు.

# శ్రీ బంగారం మైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 34 వ వార్డు బి వై నగర్ లో శ్రీ బంగారం మైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.34వ వార్డు బివై నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.నేటి ఉదయం యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట, మహాబలి నివేదన, నేత్రోమిలనం, పూర్ణాహుతి, కుంబాభిషేకం వంటి కార్యక్రమాలను వేదమూర్తులైన రఘురామ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంబాభిషేకంలో పాల్గొన్నారు. మరోవైపు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, నాస్కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్‌లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

# తరుగు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తరుగు పేరుతో పాక్స్ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించిన రైతుల నుండి బస్తాకు రెండు నుండి ఐదు కిలోలు తరుగు తీస్తున్నారని, గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ రైతులను నష్టం చేకూర్చుతుందని, ఇప్పటికైనా రైతుల నుండి ఎలాంటి తరుగు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ గారు అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలీన్స్ అందుబాటులో ఉంచాలని, తరుగు పేరుతో రైతులకు నష్టం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, జంగా జైపాల్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్, నాయకులు రాస మల్ల శ్రీనివాస్, బొజ్జ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

# నేడే బ్రహ్మంగారి నాటక ప్రదర్శన

**సూర్య చందుర్తి**




చందుర్తి మండల కేంద్రంలో స్థానిక గచ్చుబావి ఆవరణలో మండల కేంద్రంలోని సాధు సజ్జన మండలి ఆధ్వర్యంలో నేడు శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు సాధు సజ్జన మండలి నాయకులు డిసి రాజు దేవుడు మల్లేశం శిరిడి మల్లేశం లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఉగాది తర్వాత పంచమి రోజున ఈ నాటక ప్రదర్శనను నాటి కళాకారుడైన రాజూరి విఠలాచారి ప్రదర్శనను ప్రారంభించగా అప్పటినుండి ప్రతి సంవత్సరము అదే రోజున నాటక ప్రదర్శనను చేయడము ఆనవాయితీగా ఉన్నదని ప్రతి సంవత్సరం మాదిరిగానే నేడు నాటక ప్రదర్శన చేస్తున్నట్లు వారు తెలిపారు ఇట్టి కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అన్నారు

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో శనివారం నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల,కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రతి ఒక్క కార్యకర్త విజయవంతం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్మన్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్,జగిత్యాల జిల్లా బీఆర్ఏస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఏస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ పాల్గొంటారు అని,ఇట్టి కార్యక్రమానికి రాయికల్ పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి - ఐపీఎస్ కమీషనరేట్ స్థాయి నేర సమీక్ష సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు శుక్రవారంనాడు కమిషనరేటులోని అన్ని విభాగాల అధికారులు,పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ నేరసమీక్ష సమావేశంతో పాటుగా, రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. చెక్ పోస్టులు పనితీరుపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే సంఘ విద్రోహ వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండ్ ఓవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ సమయాల్లో ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే జరిగే పరిణామాలను వివరించే సమావేశాల్లో ఆయా ప్రాంతాల్లో వుండే ట్రబుల్ మొంగెర్స్ ని ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలన్నిటిని సంబంధిత స్టేషన్ల అధికారులు స్వయంగా పరిశీలించాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలన్నారు. సీసీసీ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి క్వాలిటీ డిస్పోస్ చేయాలన్నారు.కమీషనరేట్ కంప్లైంట్ సెల్ ద్వారా పోలీస్ స్టేషన్ లకు పంపించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని, పరిష్కారం అయ్యే సమస్యల పట్ల నాణ్యమైన విచారణ జరిపి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కమీషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల వారీగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు , అందుకు గల కారణాలను తెలుసుకున్నారు. త్వరితగతిన కేసుల



పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని , అధికారులందరికీ అవగాహనా కల్పించారు. ఎటువంటి ఉల్లంఘనైనాసరే సంబంధిత సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ లక్ష్మీ నారాయణ, ఏసీపీ లు శ్రీనివాస్ (సి.ఎస్.బి), నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జీ, , మాధవి, విజయ్ కుమార్, వేణుగోపాల్, కాశయ్య లతో పాటుగా ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## - పారిశుధ్ధ్య కార్యక్రమాలను చేపట్టిన అధికారులు



**సూర్య చందుర్తి**

సూర్య నేటి దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో ప్రచురితమైన రైతులంటే ఇంత చులకననా గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం అనే కథనాలకు స్పందించిన అధికారులు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని కలెక్టర్ ఆదేశా నుసారం అన్ని గ్రామాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని సింగిల్ విండో సీఈవో గంగారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు రైతులకు ఉన్న కల్లాల ఇబ్బందుల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు సమస్య పరిష్కారానికి గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకుల ద్వారా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు గ్రామాల్లో పడకేసిన పారిశుధ్య కార్యక్రమాలు అనే కథనానికి స్పంది ంచిన



సూర్య ఎఫెక్ట్

గ్రామపంచాయతీ అధికారులు మండల కేంద్రంతో పాటు మండలంలో పలు గ్రామాలలో మోర్లలో కూరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బంది ద్వారా తొలగిస్తూ పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా చందుర్తి కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం పూర్తయిందని మురుగునీటి కాలువల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను రెండు మూడు రోజులలో తొలగించి వీధులన్నీ శుభ్రం చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

## - రైతు బందును పక్కదారి పట్టించింది బీఆర్ఎస్ - కరీంనగర్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య, కోరుట్ల టౌన్**

కాంగ్రెస్ హయాంలోనే దేశ అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందనీ రైతు బందును పక్కదారి పట్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వామే అని కరీంనగర్ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని పట్టణంలోని జీ.ఎస్ గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించారు. మాజీమంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాన ఉత్పత్తి రంగం వ్యవసాయమని, పండించే పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, గతంలో 970ఉన్న ధర విపరీతంగా పెరిగిందని, ఎరువుల ధరలను అధికంగా పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనన్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించి, 2025సంవత్సరం చివరికల్లా చెరుకు క్రస్సింగ్ మొదలు పెడతామని, రాజకీయాలకి అతీతంగా వ్యవసాయ రంగంలో చట్టబద్ధత కావాలి. ప్రధాని మోడీ చట్టబద్దత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి





కృష్ణారావు, కొమొరెడ్డి కరంచంద్, పూదరి నర్సాగౌడ్, కల్వకుంట్ల సుజిత్ రావు, పార్టీ కోరుట్ల పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కొంతం రాజం, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,నాయకులు తోట గంగాధర్, ఎంబెరి నాగభూషణం, గడ్డం వెంకటేష్ గౌడ్, పుప్పాల ప్రభాకర్,నయీమ్, ఎలిశెట్టి భూంరెడ్డి, సంగ లింగం, చేపూరి కృష్ణారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, చెదలు సత్యనారాయణ, నేమూరి భూమయ్య, వీరబత్తిని దశరథం, ఐండ్ల గణేష్, లింబద్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

## - ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు హెచ్చరిక

**సూర్య మల్లాపూర్**

సూర్య ఎఫెక్ట్

విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు గ్రామాల్లో విద్యార్థులకు గాలాలు వేస్తున్నాయని 'విద్యార్థులు బడిలో ఉపాద్యాయులు గ్రామాల్లో ' ప్రభుత్వ బడులను మైమరిపిస్తున్న ప్రైవేటు యాజమాన్యం శీర్షికన నేటి దినపత్రిక సూర్య లో శుక్రవారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు మండల విద్యాదికారి భీమయ్య ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పై మండిపడ్డట్లు సమాచారం. అకాడమిక్ ఇయర్ పూర్తి కాకముందు ప్రైవేట్ పాఠశాల ప్రచారాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దింతో సంబంధిత పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాఠశాల ప్రచారం నుండి వెనుదిరిగి నట్లు సమాచారం. ఈ సంధర్భంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అకాడమిక్ ఇయర్ పూర్తి అవకముందే కాన్వాస్సింగ్ నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలని మండల విద్యాధికారి తెలిపారు.



# ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు సిల్వర్ జోన్ అంతర్జాతీయ సోషల్ సైన్స్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి సోషల్సైన్స్లో చాలా మార్పులు చోటుచేసుకుంటున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సహం అందిస్తూన్నామని మరియు వివిధ పోటీపరీక్షలకు ఎంపిక చేస్తూన్నామని చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సోషల్సైన్స్ విభాగంలో పలు విషయాలను నేర్చుకొని పనులను, చదువును సులభంగా నేర్చుకునే విధానాన్ని అలవర్చుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరికి సోషల్ పట్ల కనీస అవగహన ఉండాలని ఎందుకంటే నేటి తరంలో పోటీ పరీక్షలలో సోషల్ ఆధారిత అంశాలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని కావున ప్రతి ఒక్కరు అంశాల పట్ల శ్రద్ధ వహించి సాధన చేయాలని కోరారు.విద్యార్థులకు పాఠశాల ప్రణాళికలో భాగంగా ప్రతి వారానికి ఒకసారి సోషల్ అంశాల పట్ల అవగాహన కల్పించడానికై, పట్టు సాధించడానికై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి వివిధ దశల్లో పోటీ పరీక్షల సంస్థల వారు నిర్వహించే పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో హైదారాబాద్కు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ సోషల్ సైన్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు హారవ్, కె.ఆరాధ్య, 4వ తరగతి, మహ్మద్ హన్నన్, 5 వ తరగతి, ఎన్. సింగి రెడ్డి, 5 వ తరగతి, సి. హానిష్, 7 వ తరగతి,తదితర విద్యార్థులు సాధించారని హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ లపై అధికారుల దాడులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో పలు రేషన్ దుకాణాలపై శుక్రవారం సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎం అంజన్ కుమార్ కు చెందిన రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న బియ్యానికి, రిజిస్టర్ లో ఉన్న బియ్యానికి వ్యత్యాసం 5.50 క్వింటాలు బియ్యం కనపడింది. దీంతో ఆ డీలర్ పై శిక్ష కేసు నమోదు చేసి ఎం మహేందర్ ను ఆ రేషన్ షాప్ కు ఇన్చార్జిగా నియమించారు. ఈ దాడుల్లో హుజురాబాద్ డిటిసిఎస్ టీ వసంతరావు కరీంనగర్ డిటిసిఎస్ సురేందర్ , తిమ్మాపూర్ డిటిసిఎస్ వేణుగోపాల్ గంగాధర డిటిసిఎస్ ఉష, ఫుడ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ కమలేశ్వర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.